క్లుప్తంగా

గురుకుల పాఠశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరమునకు 5వ తరగతిలో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సీహెచ్ వనజ మంగళవారం తెలిపారు. 5వ తరగతిలో 40 ఖాళీలు ఉన్నాయని, అందులో ఎస్టీ 32, ఎస్సీ 5, బీసీ 2, ఓసీ 1 ఖాళీ ఉన్నాయన్నారు. 6వ తరగతిలో ఎస్టీ 4 ఖాళీలు, 7వ తరగతిలో ఎస్టీ 5 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. బ్యాక్ లాగ్ ఖాళీలకు మాత్రమే దరఖాస్తులు కోరుతున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తులు మే 2 నుండి పాఠశాలలో ఇవ్వడం జరుగుతుందని, పూర్తి చేసిన దర్ఖాస్తులను పాఠశాల ఆఫీసులో 25వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. మరన్ని వివరాలకు 9441921023, 9963752426 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

పాలువాయి జంక్షన్‌లో వాహనాల తనిఖీ



పాలువాయి జంక్షన్ (రెంటచింతల): మండల పరిధిలోని పాలువాయి జంక్షన్ వద్ద మంగళవారం ఎంపీడీఓ, నోడల్ ఆఫీసర్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పెదప్రోలు శంకర్‌రావు నేతృత్వంలోని బృందం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడుతూమే 13 నిర్వహించే సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్ఠంగా అమలు చేయడంలో భాగంగా ఈ తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాలకు వాహనాల్లో భారీగా నగదు, మద్యం, బంగారం, వెండి వస్తువులు తరలింపును నియంత్రించేందుకు తనిఖీలు చేపట్టామన్నారు. మండల ప్రజలు కూడా ఎక్కడైనా ఎన్నికల నియమ నిబంధనలకు వ్యతిరేక పనులకు పాల్పడుతుంటే తమకు సమాచారం అందించాలని కోరారు.

12వ వార్డులో విస్తృత ప్రచారం



పిడుగురాళ్ల: పట్టణంలోని 12వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముమ్మరం చేశారు. వార్డు కౌన్సిలర్ కాంట్రగుంట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వార్డులోని ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో పాటు వార్డులోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని అభివృద్ధి పనులు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అభివృద్ధి జరిగిన కరపత్రాలను ఇంటింటికి వివరించారు ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు కాంట్రగుంట కన్నయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగు భూములలో దుక్కులకు అనుకూలం

మండల వ్యవసాయాధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి



రెంటచింతల: సాగు భూముల్లో దుక్కులు దున్నుకునేందుకు ఇదే అనుకూలమైన సమయమని మండల వ్యవసాయాధికారి బోయపాటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో పంటపొలాల్లో దుక్కులను వాలుగా లోతుగా దున్నుకోవాలని లేని ఎడల వర్షపు నీటికి భూమి కోతకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వాలుకు అడ్డంగా లోతు దుక్కుల వల్ల వ్యవసాయ భూమి ఎక్కువ తేమను కలిగి ఉండే సామర్థ్యం ఉంటుందని, ప్యూపాదశలో ఉన్న గులాబీ రంగు పురుగులు చనిపోతాయని, దీంతో రైతులకు పంట నష్టం ఉండదన్నారు. దుక్కి దున్నుకోవడం వల్ల అయ్యే ఖర్చు కన్నా దాని ద్వారా రైతుకు చేకూరే ప్రయోజనమే ఎక్కువగా ఉంటుందని రైతులు గుర్తించాలని తెలిపారు.

నీటిని శుద్ధి చేసి వినియోగించాలి

విజయపురిసౌత్: పల్నాడు జిల్లా మాచర్ల మండల పరిధిలోని పశువేముల గ్రామం వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మించిన మురుగు నీటి శుద్ధీకరణ నిర్మాణాన్ని బ్లాక్ కోఆర్డినేటర్ మాడెబోయిన గురు ప్రసాద్, సి ఫ్ రవి వర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గురుప్రసాద్ మాట్లాడుతూ నీటిని తక్కువ వినియోగించటం, పునర్వినియోగించటం, శుద్ధిచేసి వినియోగించే మూడు పద్ధతుల గురించి వివరించారు. గ్రామస్తులంతా ఈ పద్ధతులు పాటించడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఆరు వాన నీటి పరిరక్షణ నిర్మాణాలు, ఒక నీటి ట్యాంకు, ఒక ట్యాంకుకు మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.

ముదిరాజులకు సముచిత స్థానం కల్పిస్తాం



అనిల్‌కుమార్ యాదవ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నేతలు

మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: ముదిరాజుల సంక్షేమానికి ఆర్థిక, రాజకీయాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో తామంతా పనిచేసి వారికి అండగా ఉంటామని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్, పల్నాడు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, టీడీపి నాయకుడైన గాజుల చెన్నయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి 50 కుటుంబాలతో వైఎస్సార్‌సీపీలో చేరిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి సీఎం ఎంతో కృషి చేశారని, బీసీలకు స్థానిక ఎన్నికల్లోనే కాకుండా నామినేటెడ్ పదవుల్లోనూ స్థానం కల్పించి రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించిన నేత అన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రమైన మాచర్లలో కోటి రూపాయల విలువ కలిగిన స్థలాన్ని అందించి ముదిరాజుల కళ్యాణ మండపానికి రూ. 25లక్షల నిధులు అందించానన్నారు. కంభంపాడు గ్రామంలో నిర్మితమయ్యే భవనానికి రూ. 30లక్షలు అందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో వారికి సముచిత స్థానం కల్పించి రాజకీయంగా, ఆర్థికంగా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నె నారాయణ ముదిరాజ్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి చలమారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మరుమాముల శ్రీనివాసశర్మ, మున్సిపల్ మాజీ చైర్మన్‌లు కామనబోయిన కోటయ్య, బోయ రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ తాళ్ళ కొండలు, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు, సంఘ నాయకులు రెబ్బలపల్లి సాయి మార్కొండయ్య, కాశిబోయిన ఆంజనేయులు, బొడ్డు నరసింహారావు, బండారు కొండ, చెన్నయ్య, బొమ్మరబోయిన లక్ష్మినారాయణ, నక్కా యుగంధర్, లింగయ్య, బిజ్జం సుధాకర్‌రెడ్డి, శీలం మల్లారెడ్డి, బొడ్డు చెంచురెడ్డి, లింగిరెడ్డి అంకిరెడ్డి, మున్నా మురళీయాదవ్ తదితరులున్నారు.

జగనన్నను గెలిపించి నవరత్నాలు మళ్లీ అందుకోండి

ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

పిడుగురాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించి నవరత్నాల పథకాలు మళ్లీ ప్రతిఇంటికీ పొందాలని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం అన్నారు. పట్టణంలోని 33 వార్డులో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఇంటింటికీ నవరత్నాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందించిన లబ్ధిని గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హతే ప్రాముఖ్యతగా చూసి, అర్హత ఉన్న ప్రతి ఇంటికీ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అదే చంద్రబాబు హయంలో జన్మభూమి కమిటీలతో కేవలం టీడీపీకి చెందిన వారికి మాత్రమే పథకాలు అందించారు తప్ప అర్హత ఉన్న వారికి ఎవరికీ సంక్షేమ పథకాలు అందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు కందులూరి శివయ్య, మార్కెట్ యార్డు ఛైర్మన్ కొమెర వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఉప్పు వెంకటేశ్వర్లు, షేక్ జాని, సంధ్యాల ఆంజనేయులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇర్లా గురుస్వామి, దేవళ్ల నాగరాజు, ఇర్లా శివ, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ముస్లింల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయండి


పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్



మాట్లాడుతున్న మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్, ముస్లిం మత పెద్దలు

పిడుగురాళ్ల: పట్టణంలోని ఎండీ ఉస్మాన్ మేస్త్రీ కార్యాలయ సమీపంలో బుధవారం జరగనున్న ముస్లింల ఆత్మీయ సమావేశానికి ముస్లిం సోదరులంతా హాజరై జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ గఫార్ తెలిపారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ గఫార్‌తోపాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ జైలాబ్దిన్, గోరామేస్త్రీ, కౌన్సిలర్లు షేక్ అబ్దుల్లా మాట్లాడుతూ 2004కు ముందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముస్లింల స్థితిగతులు కళ్లారా చూసి చలించిపోయి ఆయన ముఖ్యమంత్రి ఆయిన వెంటనే సచార్ కమిటీ నివేదికను అనుసరించి 2007లో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ను కల్పించారన్నారు. రిజర్వేషన్ వల్ల ముస్లింల పిల్లలు ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగాలు చేసుకుంటూ, సమాజంలో ముస్లింలకు కూడా విద్య, ఉద్యోగ, రాజకీయంగా, ఆర్థికంగా స్థిరపడటానికి దోహదపడ్డాయన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తనయుడైన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల 4 శాతం రిజర్వేషన్ అమలు పరుస్తూ మైనారిటీల ఉన్నతికి సహకరిస్తున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి కలిసి ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తామని నేతలు బహిరంగంగా చెబుతున్నారని, ముస్లింల అభివృద్ధిని ఓర్చుకోలేని టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులంతా తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలన్నారు. ముస్లింలను చైతన్య పరచడం కోసం పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులోని ఉస్మాన్ మేస్త్రీ కార్యాలయం వద్ద సాయంత్రం 5 గంటలకు ఆత్మీయ సమావేశం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముస్లిం, మైనారిటీ నాయకులు, కర్నూలు ఎమ్మెల్యే ఆఫీజ్‌ఖాన్, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. ముస్లిం సోదరులంతా ఐక్యతగా ఉండి టీడీపీ, జనసేన కూటమిని చిత్తు చిత్తుగా ఓడించి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం, మైనారిటీ సెల్ అధ్యక్షులు బచ్చేమేస్త్రీ, షేక్ జైలాబ్దిన్, అంజుమన్ కమిటీ సెక్రటరీ షేక్ మస్తాన్‌వలీ, గోరా మేస్త్రీ, గౌషబాబు సాహెబ్, కరిముల్లా మేస్త్రీ, జానిబాబు, దరియావలి, కౌన్సిలర్లు షేక్ అబ్దుల్లా, షేక్ సైదావలి, షేక్ జానిబాషా, షేక్ కరిముల్లా, జిలానీ, డాక్టర్ సైదా, కో–ఆప్షన్ సభ్యులు షేక్ జబీర్, అప్టికల్ జానిబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నజామ్, ఆరీఫ్, అల్లా బక్షు, సైదా, ఖాశీం, ఎండీ అలీం, సుభాని, ఆజీమ్, పట్టణంలోని ముస్లిం, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఓటర్లకు యరపతినేని ప్రలోభాల వల



కూపన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు

గురజాల: తెలుగుదేశం పార్టీ గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఓటర్లకు ప్రలోభాల వల విసురుతున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు తుంగలో తొక్కి యధేచ్ఛగా ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా టీడీపీకి ఓటు వేస్తే సంవత్సరంలో ఒక సారి వంట గ్యాస్ సిలెండర్ ఉచితంగా ఇస్తామని కూపన్లు పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది జూలై నుంచి 2029 వరకు ఉచితంగా వంట గ్యాస్ సిలెండర్ ఇస్తామని కూపన్‌పై ముద్రించి ఉంది. గురజాల నియోజక వర్గంలోని గురజాల, దాచేపల్లి, మాచవరం, పిడుగురాళ్ల మండలాల్లో ఆయా గ్రామాల్లో టీడీపీ నేతలు ఇంటింటికి తిరిగి ఆయా కూపన్లను పంపిణీ చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రశ్నిస్తే ఇబ్బందులు తలెత్తుతాయని మౌనంగా ఉంటూ ఆ ఇచ్చిన కూపన్లను తీసుకుంటున్నారు. టీడీపీ పసుపు రంగులోనే ఆయా కూపన్లను ముద్రించి ఉండటం గమనార్హం. దీనిపై నియోజకవర్గ ఎన్నికల అధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఓటర్లు కోరుతున్నారు.

టీడీపీ నాయకులు ప్రలోభాలకు గురిచేస్తున్నారు : దుగ్గిరాల రాజశేఖర్‌రెడ్డి, అంబాపురం

తెలుగుదేశం పార్టీ నాయకులు రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఆశతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి టీడీపీ నాయకులు గ్యాస్ సిలెండర్ స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టకుండా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలి. ఎలాగైనా గెలవాలనే ఆలోచనతో ఓటర్లను కొనుగోలు చేసే పనిలో టీడీపీ నాయకులు నిమగ్నమయ్యారు.

తండాలు గ్రామ పంచాయతీలుగా గుర్తింపు

ప్రచార కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



సింగరాయపాలెం తండా ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ఎస్టీలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న స్వయం పాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యపడిందని, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని సింగరాయపాలెం తండా, నాగేశ్వరపురం తండా, శ్రీరుక్మిణీపురం, పిల్లుట్ల, మల్లవోలు గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి తమను తామే పాలించుకుంటూ అభివృద్ధికి బాటలు వేసారన్నారు. సామాజిక న్యాయం పాటిస్తూ అనేక ఉన్నత పదవులు ఎస్టీలకు కల్పించినట్లు తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చేవి తప్పుడు హామీలు, అబద్ధపు వాగ్దానాలని, మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు టీడీపీ మోసపూరిత ఎన్నికల మేనిఫ్యాస్టో ప్రకటించిందని, ప్రజలు చంద్రబాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సింగరాయపాలెం తండాలో రూ.2.50 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, త్వరలోనే నరసింహాస్వామి దేవాలయ మార్గానికి తారు రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జడ్పీటీసీ శివాయదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే సైదా, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాదు, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, జీడీసీసీ జిల్లా మెంబర్ అనిల్‌కుమార్, సర్పంచులు చంద్రశేఖర్ నాయక్, బాలాజీ నాయక్, రామారావు, బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పుల్లారెడ్డి, డేవిడ్, నాగు, జానీ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సమస్యలు పరిష్కరిస్తా



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

విజయపురిసౌత్: నియోజకవర్గంలో పద్మశాలీల సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని ప్రభుత్వవిప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం విజయపురిసౌత్‌లో స్థానిక పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో బీసీ వర్గాలతో పాటు చేనేత వర్గీయులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందచేశారన్నారు. రాబోయే రోజుల్లో చేనేత వర్గీయులకు ఇంటి స్థలాలతో పాటు బ్యాంకు రుణాలు అందచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పద్మశాలీ సంఘం స్థానిక పేటేరు అమ్మవారి గుడికి ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యే పీఆర్కేను కోరడంతో తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పీఆర్కేను పూలదండలు, శాలువాలతో పద్మశాలీల సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. దీనికి ముందు ఎమ్మెల్యే పీఆర్కే గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శేరెడ్డి వీరారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల పార్టీ నాయకుడు బూడిద శ్రీను, పేటేరు అమ్మవారి గుడి ధర్మకర్త సత్యనారాయణ, సంఘం సభ్యులు టైలర్ ఆంజనేయులు, రాంబాబు, పోతురాజు, టైలర్ వెంకటేశ్వర్లు, టైలర్ శ్రీను, సెల్ పాయింట్ శివ, జోజప్ప పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో 15 కుటుంబాలు చేరిక



టీడీపీ నాయకులు ఎమ్మెల్యే కాసు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దృశ్యం

దాచేపల్లి: నగర పంచాయతీతో పాటుగా, తంగెడ గ్రామం నుంచి టీడీపీ, జనసేన నాయకులు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో తంగెడకి చెందిన టీడీపీ నాయకులు మేదర తిరుపతయ్య, మేదర ఏసయ్య, తడిసిన ఏసోబు, దాచేపల్లికి చెందిన బండ్ల మరియదాసు, బొమ్మిరెడ్డి నరసింహారావు వైఎస్సార్సీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కందుల జాను, పార్టీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్‌హుస్సేన్, మాజీ సర్పంచ్‌లు బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, మందపాటి రమేష్‌రెడ్డి, నాయకులు గొగిరెడ్డి వెంకటరెడ్డి, వట్టి రామచంద్రారెడ్డి, మునగా శ్రీనివాసరావు, దాచేపల్లి సైదారావు, కొమ్ము బుజ్జి, పాడి రామకోటయ్య, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకుందాం

వైఎస్సా ర్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు హనుమంతునాయక్



ఓటర్లను అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్

మాచర్ల రూరల్: రాష్ట్రంలో గిరిజనులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారికి సంక్షేమం అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేరాజోత్ హనుమంతునాయక్ పేర్కొన్నారు. మండలంలోని అచ్చమ్మకుంట, రేగులవరం తండా గ్రామాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనటువంటి సీఎం జగన్ కేబినెట్‌లో గిరిజనులకు రెండు ఉప ముఖ్యమంత్రులు పదవులు కట్టబెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. అంతేకాకుండా ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల తిరుపతి, శ్రీశైలంలో గిరిజనులకు బోర్డు సభ్యులుగా నియమించి గిరిజనులపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని చెప్పారు. సామాజిక న్యాయం వైఎస్సార్ సీపీతో సాధ్యమని వివరించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు గిరిజనుల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించినట్లు తెలిపారు. గిరిజనులకు రావాల్సిన న్యాయమైన హక్కులను తిరిగి అందుకోవాలంటే జగన్‌నే సీఎంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ సభ్యుడు సభావత్ రవినాయక్, సర్పంచులు రమావత్ మాద్యానాయక్, కేతావత్ శ్రీనునాయక్, ఆర్ఓఎఫ్ఆర్ డిస్ట్రిక్ట్ కమిటీ మెంబర్ ఎన్.రంగానాయక్, బాణావత్ లాచూనాయక్, అంజనీకుమార్ నాయక్, స్వతంత్ర నాయక్, రామునాయక్, వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

రజకుల ఆత్మీయ సమావేశానికి తరలిరండి

దాచేపల్లి: ఈ నెల 3వ తేదిన రజకుల ఆత్మీయ సమావేశానికి తరలి రావాలని వైఎస్సార్‌సీపీ రజక నేత గరికపాటి సైదారావు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. పిడుగురాళ్లలోని శుభమస్తు కల్యాణ మండపంలో రజక ఆత్మీయ సమావేశం జరుగుతుందని, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిధిగా ఈ సమావేశంలో పాల్గొంటారని, మండల పరిధిలోని రజకులు ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిద్దాం

నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్యాం ప్రసాద్



మాచర్ల రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన ఘట్టాలైన నామినేషన్‌లు, విత్‌డ్రాలు ముగిసి ఎన్నికల గుర్తులను కేటాయించామని, పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేలా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ. శ్యాం ప్రసాద్ కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో గురజాల డిఎస్పీ పల్లపురాజు, సిఐలు, ఎన్నికల సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఓటరు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయటంలో పోలీసు అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించిన ఎవరి పైనైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురజాల డిఎస్పి పల్లపురాజు, సిఐలు శరత్ బాబు, సురేష్ కుమార్, చిన మల్లయ్య, ఎస్ఐలు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

నా బిడ్డని ఆశీర్వదించండి

ప్రభుత్వ విప్ పీఆర్కే మాతృమూర్తి రాములమ్మ



దుర్గి: అందరి అభివృద్ధి కాంక్షించే నా బిడ్డ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన మాతృమూర్తి రాములమ్మ కోరారు. మంగళవారం మండలంలోని ముటుకూరు, నెహ్రూనగర్ తండా గ్రామాల్లో తన కుమార్తె జవ్వాజి నాగమణితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముటుకూరు ఎస్‌సి కాలనీలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ శ్రేణులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, పసుపులేటి వెంకట్రామయ్య, సర్పంచ్‌లు గొంది నాసరయ్య, సుబ్రహ్మణ్యం నాయక్, జాస్తి రామ్మూర్తి, జల్లెలమూడి శేషయ్య, పుట్టా మారుతి, కొల్లి హనుమయ్య, రామిశెట్టి బాబురావు, కేశంశెట్టి పెద అంజయ్య, లింగా గురవయ్య, మాచర్ల మైఖేల్, పులిమెల మాణిక్యం, ముటుకూరు వెంకటేశ్వర్లు ఉన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి



గురజాల : అభివృద్ధి చేసిన వారికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు ఓటర్లను కోరారు. నగర పంచాయతి పరిధిలోని 1, 14,15,16 వార్డుల్లో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోలు వీరారెడ్డి, నగర పంచాయతి వైస్ ఛైర్మన్ షేక్ బడేజానీ, గురజాల–దాచేపల్లి మార్కెట్ యార్డు డైరెక్టర్ కలకండ ఆంథ్రెయ్య, మాజీ ఎంపీపీ వీరంరెడ్డి అమరారెడ్డి, మాజీ జడ్పీటీసీ బి ఇష్టకామిరెడ్డి, ఆయా వార్డు కౌన్సిలర్లు టి లింగాచారి, కందిమళ్ల శ్రీనివాసరావు, తదితరులున్నారు.

ప్రజల మనిషి పీఆర్కేని ఆశీర్వదించండి



కారెంపూడి: ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ కారెంపూడిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 280 బూత్‌లో ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రతి గడపకు చేకూర్చిన లబ్ధిని వివరించారు. జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అక్బర్, జెడ్పీటీ సీ షేక్ షఫీ, రమావతు తేజానాయక్, మండల పార్టీ కార్యదర్శి పాతూరి రామిరెడ్డి, చల్లా ప్రసాద్, వేముల లింగయ్య, ఎంపీటీసీ షేక్ ఆరీఫ్, సాజన్, మర్రి శేషయ్య, మీరా, చోటా కరీమ్ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

36 మద్యం సీసాలు స్వాధీనం



దాచేపల్లి: ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎ. సురేంద్రబాబు మంగళవారం తెలిపారు. మండలంలోని పొందుగల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ ఎస్ఐ దాసరి శివనాగరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టామని, హైదరాబాద్ నుంచి గుంటూరుకి వెళుతున్న ఆర్టీసీ బస్సులో తనిఖీలు చేయగా రూ 24,840 విలువ చేసే 36 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. బస్సులో మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని, మద్యం సీసాలు ఎవరు తీసుకువస్తున్నారనే అంశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేంద్రబాబు వెల్లడించారు.